

విజేతలకు పతకాలను ప్రదానం చేస్తున్న కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్‌గౌడ్

క్రీడలపై యువత ఆసక్తి పెంచుకోవాలి

బర్కత్‌పుర, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): క్రీడా పోటీలు యువతలో నైపుణ్యాన్ని పెంపొందిండంలో కీలక పాత్ర పోషిస్తాయని హిమాయత్‌నగర్ కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్‌గౌడ్ అన్నారు. క్రీడలు, కరాటేపై విద్యార్థులు ఆసక్తి పెంపొందించుకోవాలని ఆమె కోరారు. గురువారం కాచి గూడలోని జీవీఆర్ కరాటే అకాడమీ కార్యాలయంలో ఇటీవల నిర్వ హించిన 19వ ఒపెన్ నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్‌లో విజేతలకు పతకాలను ప్రదానం చేశారు. మహిళా విభాగంలో గ్రాండ్ ఛాంపియన్‌గా నిలిచిన యోగినిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని కరాటేలో మరిన్ని పతకాలు సాధించాలని కార్పొరేటర్ ఆకాంక్షించారు. జీవీఆర్ కరాటే అకా డమీ డైరెక్టర్ డాక్టర్ జీఎస్ గోపాల్ రెడ్డి, అకాడమీ ప్రతినిధులు నర్సింగ్‌రావు, ఖరీం, శ్యామ్‌కుమార్, అమృతారెడ్డి, ఘనసంతోషిణి రెడ్డి, రంజింత్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.



కాచిగూడలో డ్రైనేజీ మ్యాన్‌హోల్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ కన్నె ఉమాదేవి

యుద్ధ ప్రాతిపదికన మ్యాన్‌హోల్ మరమ్మతులు

బర్కత్‌పుర, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): కాచిగూడ డివిజన్‌లో డ్రైనేజీ మ్యాన్‌హోల్ మరమ్మతు పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేస్తున్నట్లు స్థానిక కార్పొరేటర్ కన్నె ఉమాదేవి తెలిపారు. గురువారం డివిజన్ పరిధిలోని నింబోలిఅడ్డ లాల్‌బహదూర్ శాస్త్రీ స్కూల్ వద్ద డ్రైనేజీ పైప్‌లైన్ మ్యాన్‌హోల్ కృంగిపోవడంతో స్థానికుల ఫిర్యాదు మేరకు మరమత్తు పనులు చేపట్టి పూర్తి చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కన్నె ఉమాదేవి మాట్లాడుతూ... అన్ని ప్రాంతాలలో డ్రైనేజీ మ్యాన్‌హోల్స్‌ను పరిశీలించి అవసరమైన చోట మరమత్తులు చేపడుతున్నామని ఆమె తెలిపారు. స్థానిక ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకుం టున్నామని ఆమె అన్నారు. కార్యక్రమంలో బీజేపీ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు కన్నె రమేష్ యాదవ్, నాయకులు ఆర్‌సంతోష్, బీమ్‌రాజ్, రవియాదవ్, పండిత్ తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ పావనివినయ్‌కుమార్

తాగునీటి లోప్రెషర్ సమస్యను పరిష్కరించాలి

చిక్కడపల్లి, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): తాగునీటి లోప్రెషర్ సమస్యను పరిష్కరిం చాలని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీవినయ్ కుమార్ అధి కారులకు సూచించారు. డివి జన్‌లోని దప్పు ఎల్లయ్యబస్తీ లో తాగునీటి సరఫరాలో లోప్రెషర్ కారణంగా బస్తీవాసులు తీవ్ర ఇక్కట్లు పడు తున్నట్లు అందిన ఫిర్యాదు మేరకు గురువారం కార్పొరేటర్ వాటర్ బోర్డ్ డీజీఎం కార్తీక్‌రెడ్డి, మేనేజర్ శ్రీధర్‌హరి సిబ్బందితో కలిసి ఆ బస్తీలో పర్య టించారు. స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. డివిజన్ వ్యాప్తంగా అనేక బస్తీల్లో లోప్రెషర్, కలుషిత తాగునీటి సరఫరా సమస్యలు అధికమైనట్లు తనకు అనేక ఫిర్యాదులు అందాయని, వెంటనే పటిష్టమైన చర్యలు చేపట్టి సమస్యలను పరిష్కరించాలని ఆమె వాటర్ బోర్డు అధికారులను ఆదేశించారు. బీజేపీ నేతలు వినయ్‌కుమార్, ఉమేష్, బాలకృష్ణ, రాజయ్య, బస్తీవాసులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ముఠా గోపాల్ తదితరులను సన్మానిస్తున్న జన్‌సేవా సంఘ్ నేతలు

ఛట్ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

ముషీరాబాద్, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): జన్‌సేవా సంఘ్ ఆధ్వర్యంలో గురువారం నెక్లెస్‌రోడ్డులో నిర్వహించిన ఛట్ ఉత్సవాల్లో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘ్ అధ్యక్ష, కార్యదర్శులు ఆర్‌పీసింగ్, రంజన్ చౌరీలు ఎమ్మెల్యే ముఠా గోపాల్‌ను సన్మానించారు. బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ, పార్టీ నాయకులు పి.శ్రీధర్‌చారి, ముచ్చకుర్తి ప్రభాకర్, రాంనగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు శంకర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



అధ్యక్ష ప్రధాన, కార్యదర్శుల పదవులకు పోటీ చేసేందుకు రాంబాబు యాదవ్, ఎల్లమయ్యను ఎన్నుకున్న బీఆర్‌టీయూ సంఘం నేతలు

జలమండలి ఎన్నికల్లో
రాంబాబు యాదవ్, ఎల్లమయ్య పోటీ

రాంనగర్, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): జలమండలి గుర్తింపు సంఘానికి త్వరలో జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘం అయిన బీఆర్‌టీయూ తరఫున అధ్యక్ష పదవికి జి.రాంబాబు యాదవ్, ప్రధాన కార్యదర్శి పదవికి ఎం.ఎల్లమయ్య పోటీ చేయనున్నారు. బాగ్‌లింగంపల్లిలోని సంఘం కార్యాలయంలో గురువారం జరిగిన బీఆర్‌టీ యూ రాష్ట్ర సమావేశంలో ఈమేరకు ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఈ సంద ర్భంగా రాంబాబు యాదవ్ మాట్లాడుతూ, జలమండలి గుర్తింపు సంఘం ఎన్నికల్లో బీఆర్‌టీయూ ఈసారి విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశా రు. ఇతర కార్మిక సంఘాలను కలిసి జేఏసీగా ఏర్పడి పోటీలో పాల్గొనేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. జలమండలిలో ఉద్యోగుల సమస్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, హెల్త్ కార్డుల సమస్యల పరిష్కారానికి తమ బీఆర్‌టీయూ యూనియన్ పోరాటం చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం జలమండలి ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో విఫలమైంద న్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

10న భార్యాబాధితుల సంఘం సమావేశం

చిక్కడపల్లి, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): భార్యాబాధితుల సంఘం కోర్ కమిటీ సమావేశం ఈనెల 10న ఉదయం 9 గంటలకు బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు సంఘం వ్యవస్థాపకుడు జి. బాలచంద్రశేఖర్‌రెడ్డి(బాలాజీ) తెలిపారు. అతి త్వరలో హైదరాబాద్‌లో 20వేల మందితో 2కే వాక్ ఏర్పాటు చేసి భార్యాబాధితుల ఆవేదనను, అనుభవిస్తున్న బాధలను ప్రభుత్వానికి, చట్టసభలకు తెలియజేస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రంలోని 46 జిల్లాల కోర్ కమిటీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆసక్తిగలవారు సమావేశానికి రావాలని, ఇతర వివరాలకు ఫోన్ నం. 7093434730లో సంప్రదించాలని కోరారు.

సామాజిక వివక్ష రూపుమాపేందుకు 'సర్వే' దోహదం

మాజీ ఎంపీ వి.హనుమంతరావు

రాంనగర్, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాలతో సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సామాజిక వివక్షను రూపుమాపేందుకు దోహదపడుతుందని మాజీ ఎంపీ వి.హనుమంతరావు అన్నారు. సమ గ్ర కుటుంబ ఇంటింటి సర్వే ప్రారంభమైన నేప థ్యంలో బాగ్‌అంబర్‌పేటలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వ ర్యంలో గురువారం రాహుల్ గాంధీ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. హనుమంత రావుతో పాటు అంబర్‌పేట కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ సి. రోహిణ్‌రెడ్డి హాజరై క్షీరాభిషేకం చేశారు. అలాగే, అంబర్‌పేట డీఎంసీ మారుతి దివాకర్ ఆధ్వర్యం లో జరిగిన సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమంలో పాల్గొని ఇళ్లకు స్టిక్కర్లు అతికించారు. అనంతరం వి.హనుమంత రావు మాట్లాడుతూ, జనాభాకు అనుగుణంగా రాజ్యాంగ ఫలాలు అన్ని కులాలకు అందాలంటే సమగ్ర కులగణన జరగాల్సిందేనని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం భావించిందన్నారు. ఇందులో భాగంగానే తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి చేత ప్రయోగాత్మకంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. తర్వాత దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రల్లో ఈ సర్వేను నిర్వహించేలా కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకుంటుందన్నారు.



బాగ్‌అంబర్‌పేటలో రాహుల్ గాంధీ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేస్తున్న వి.హనుమంతరావు, డాక్టర్ రోహిణ్‌రెడ్డి తదితరులు

రోహిణ్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో జరిగే సర్వేలో ప్రజలందరూ పాల్గొనే విధంగా కాంగ్రెస్ పార్టీ నా యకులు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు శంబుల ఉషశ్రీ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి శంబుల శ్రీకాంత్‌గౌడ్, ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తొలుపునూరి కృష్ణగౌడ్, మాజీ కార్పొరేటర్లు దిడ్డి రాంబాబు, పుల్లా నారాయణ స్వామి, పులిజగన్, గరిగంటి శ్రీదేవి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు ఇప్పించే బాధ్యత ఉద్యోగ జేఏసీదే

- టీఎన్‌జీఓస్ సెంట్రల్ యూనియన్ అధ్యక్షుడు మారం జగదీష్

రాంనగర్ , నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): టీఎన్‌జీఓస్ గచ్చిబౌలి హౌసింగ్ సొసైటీ సభ్యులకు ఇళ్ల స్థలాలు ఇప్పించే బాధ్యత ఉద్యోగ జేఏసీదేనని టీఎన్‌జీఓస్ సెంట్రల్ యూనియన్ అధ్యక్షుడు, ఉద్యోగ జేఏసీ చైర్మన్ మారం జగదీష్ అన్నారు. ఇళ్ల స్థలాలు రావని సొసైటీ సభ్యులెవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సొసైటీకి స్థలం కేటాయించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వ సానుకూలంగా ఉందని ఆయన చెప్పారు. బాగ్‌లింగంపల్లిలోని ఆర్టీసీ కళాభవన్‌లో భాగ్యనగర్ టీఎన్‌జీఓస్ గచ్చిబౌలి హౌసింగ్ సొసైటీ సర్వ సభ్య సమావేశం సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ ముత్యాల సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన మారం జగదీష్ మాట్లాడుతూ, సొసైటీని అప్రతిష్ట పాల్జేసేందుకు కొంతమంది సొసైటీ వ్యతిరేకులు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. దీని వల్ల సొసైటీకి నష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు. సొసైటీ సభ్యులందరూ సంఘటితంగా ఉండి సొసైటీపై తప్పుడు ప్రచారం చేస్తున్న వారి ప్రయత్నాలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలన్నారు. టీజీఓ అధ్యక్షు డు ఏలూరి శ్రీనివాస్‌రావు, టీఎన్‌జీఓఎస్ ప్రధాన కార్యదర్శి ముజీబ్‌హుస్సేన్, కస్తూరి వెంకటేశ్వర్లు, సొసైటీ కార్యదర్శి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఉద్యోగ జేఏసీ చైర్మన్ మారం జగదీష్



నవభారత్ లయన్స్ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరిస్తున్న పద్మాకమలాకర్ తదితరులు

సేవలోనే నిజమైన ఆనందం

చిక్కడపల్లి, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): సేవలోనే నిజమైన ఆనందం ఉంటుందని నవ భారత్ లయన్స్‌క్లబ్ నూతన అధ్యక్షురాలు డా. హిప్నో పద్మాకమలాకర్ అన్నారు. గురువారం అశోక్‌నగర్‌లోని డా. హిప్నో కమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్ హాల్‌లో జరిగిన సమావేశంలో నవభారత్ లయన్స్ అధ్యక్షురాలిగా హిప్నో పద్మాకమలాకర్ బాధ్యతలు స్వీకరించారు. అదే విధంగా ప్రధానకార్యదర్శిగా బి. వనిత, కోశాధికారిగా కె.శోభారాణిలకు 320ఎ డిస్ట్రిక్ గవర్నర్ డా.డి.కోటేశ్వరరావు డా.జి. మహేంద్ర కుమార్‌రెడ్డిలు బాధ్యతలను అప్పగించారు. గోపాలకృష్ణ, రామ్‌ప్రసాద్, లియో చైర్మన్ మోహన్‌దాస్, యాదయ్యగౌడ్ పాల్గొన్నారు.



కామునికుంటలో డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్ తదితరులు



ఎమ్మెల్యే శంకుస్థాపన చేసిన పనులకు మళ్లీ శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ రచనశ్రీ

ఒకే పనులకు పోటాపోటీగా శంకుస్థాపనలు

ఎమ్మెల్యే ముఠా గోపాల్ చేసిన అరగంటకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ రచనశ్రీ

కవాడిగూడ, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): ముషీరాబాద్ నియోజకవర్గం కవాడిగూడ డివిజన్‌లోని కామునికుంటలో రూ. 26 లక్షలతో నూతనంగా నిర్మించ తలపెట్టిన డ్రైనేజీ సీసీ రోడ్డు నిర్మాణ పనులకు గురువారం ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే ముఠాగోపాల్ బీఆర్ఎస్ నేతలతో కలిసి శంకు స్థాపన చేశారు. ఎమ్మెల్యే అక్కడ నుంచి వెళ్లిన కొద్దిసేపటికే కవాడిగూడ బీజేపీ కార్పొరేటర్ జి.రచనశ్రీ తమ పార్టీ నేతలతో కలిసి వచ్చి అదే నిర్మాణ పనులకు మరోసారి శంకుస్థాపన చేశారు. ఒకే పనులకు ఇద్దరు ప్రజాప్రనిధులు వేర్వేరుగా శంకుస్థాపనలు చేయడం స్థానికులను ఆశ్చర్యానికి గురి చేసింది. కామునికుంటలో నూతనంగా ఏర్పాటుచేసే సీవరేజ్ సీసీ రోడ్డు పనులు, ఉన్నికోటలో పవర్ బోరింగ్ పనులకు ఉదయం 10.30కి ఎమ్మెల్యే ముఠా గోపాల్, స్థానిక కార్పొరేటర్ జి. రచనశ్రీ కలిసి శంకుస్థాపన చేయాల్సి ఉంది. అయితే, అర గంట ముందే ఎమ్మెల్యే ముఠాగోపాల్ వచ్చి ఆ పనులను ప్రారంభించి వెళ్లిపోయారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర యువజన విభాగం నాయకులు ముఠా జైసింహ, టీఆర్ఎస్ అధ్యక్ష కార్యదర్శులు వల్లాల శ్యామ్‌యాదవ్, సాయికృష్ణ, మాజీ అధ్యక్షుడు సొనెం చంద్రశేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తర్వాత వచ్చి కార్పొరేటర్..

ఎమ్మెల్యే వెళ్లిపోయిన తర్వాత వచ్చిన కార్పొరేటర్ రచనశ్రీ మరోసారి అదే పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రచన శ్రీ మాట్లాడుతూ, కామునికుంటలో డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణ పనుల శంకుస్థాపనకు తమకు ఒక సమయం ఇచ్చిన ఎమ్మెల్యే ముందుగానే వచ్చి శంకుస్థాపన చేసి వెళ్లిపోయారని అన్నారు. తాము అనేక సార్లు ఎమ్మెల్యే కోసం గంటల తరబడి వేచి చేశామని, ఎమ్మెల్యే మాత్రం తమకోసం ఆలోచించకుండా వచ్చి రాగానే శంకుస్థాపన చేసిన వెళ్లిపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు జి వెంకటేష్, రంగరాజ్‌గౌడ్, పరిమల్‌కుమార్, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మహేందర్‌బాబు, ప్రభాకర్ గంగపత్ర. కేశవరాజు, రాగంరవికుమార్, మద్దెల చంద్రయ్య, అనిల్ తదిరులు పాల్గొన్నారు.



ముషీరాబాద్‌లో ఓ ఇంటికి స్టిక్కర్ అతికిస్తున్న ఎన్యూమరేటర్

ముషీరాబాద్‌లో ఇంటింటి సర్వే

ముషీరాబాద్, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే రెండవ రోజు ముషీరాబాద్, భోలక్‌పూర్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఎన్యూమరేటర్లు ఇంటింటికీ వెళ్లి ఇంటి యజమానితో మాట్లాడి సర్వే స్టిక్కర్లను అతికించారు. శుక్రవారం సైతం స్టిక్కర్ల కార్యక్రమం ఉంటుందని ఎన్యూమరేటర్ కృష్ణవేణి తెలిపారు.

పేదలకు అల్పాహారం పంపిణీ

రాంనగర్ ఆంధ్రజ్యోతి: కందూరి కృష్ణ ఫౌండేషన్, సేతు మానిక్‌లాల్ ఫౌండేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం చిక్కడపల్లిలోని వెంకటేశ్వర స్వామి ఆలయం చౌరస్తాలో పేదలకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని కందూరి కృష్ణఫౌండేషన్ చైర్మన్ కందూరి కృష్ణ ప్రారం భించారు. సభ్యులు ప్రమోద్ అగర్వాల్, కౌశిక్, హెచ్ గోవింద్‌రావు, డాక్టర్ సంగీత, నారాయణ గౌడ్ పాల్గొన్నారు.

వస్త్ర దుకాణంలో భారీ అగ్నిప్రమాదం

చిక్కడపల్లి, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం రాత్రి భారీ అగ్నిప్రమాదం జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వీఎస్టీ నుంచి రామ్‌నగర్‌కు వెళ్లే దారిలో ఉన్న వైష్ణవీ వస్త్ర దుకాణం, నగల షాపును గురువారం రాత్రి యజమాని సందీప్ మూసి వేసి వెళ్లిపోయారు. అనంతరం రెండుఫ్లోర్లలోని షాప్‌లో పొగలతో మంటలు ఎగిసి పడ్డాయి. సమాచారం అందుకున్న చిక్కడపల్లి పోలీసులు ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించి ఘటనా స్థలానికి చేరుకున్నారు. షాప్ షట్టర్‌ను జేసీబీతో బద్దలుకొట్టి తెరిచి ఫైరింజన్‌తో నీరు చిమ్మి మంటలను అదుపులోకి తెచ్చారు. ప్రమాదం సమయంలో షాప్‌లో ఎవరూ లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. అయితే అగ్నిప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.



షాపు నుంచి ఎగిసి వస్తున్న పొగ

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

చిక్కడపల్లి, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఆజామాబాద్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శుక్రవా రం విద్యుత్ సరఫరా ఉండదని సీబీడీఏడీఈలు విజ యభాస్కర్ తెలిపారు. బర్కత్‌పుర 11కేవీ పరిధిలోని పద్మాకాలనీ, శంకర్‌మఠ్ తదితర ప్రాంతాల్లో ఉద యం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంటల వరకు, ఆప్కో పరిధిలోని నారాయణగూడ వాటర్‌వర్క్స్, కెన రాబ్యాంకు తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం 2నుంచి సాయంత్రం 5 వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

రైల్‌లో హ్యాండ్ బ్యాగ్ చోరీ

బర్కత్‌పుర, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): రైలు ప్రయాణికురాలి హ్యాండ్ బ్యాంగును ఓ దొంగ లాక్కొని పారిపోయాడు. కాచిగూడ రైల్వే పీఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. శివరాంపల్లికి చెందిన శోభ మహారాష్ట్రకు వెళ్లింది. తిరుగు ప్రయాణంలో కాచిగూడకు వచ్చేందుకు కాచిగూడ సూపర్ స్పెషల్ ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కింది. రైలు గురువారం మహారాష్ట్రలోని నాందేడ్‌కు సమీపంలోని మోత్కాప్ రైల్వేస్టేషన్ వద్దకు రాగానే ఓ దొంగ రైలు ఎక్కి బోగీలో తన సీట్లో కూర్చున్న శోభ చేతిలోని హ్యాండ్‌బ్యాగును లాక్కొని పారిపోయాడు. బ్యాగులో రూ. 20 వేల నగదు, సెల్‌ఫోన్, ఇతర వస్తువులు ఉన్నాయి. శోభ కాచి గూడ రైల్వే పీఎస్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని తదుపరి విచారణ కోసం నాదేండ్ రైల్వే పీఎస్‌కు బదిలీ చేశారు.

మరో ప్రయాణికురాలి బ్యాగ్..

మహారాష్ట్రకు చెందిన అంబిక కాచిగూడ కు రావడానికి అజంతా ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కింది. బాసర రైల్వే స్టేషన్ వద్దకు రాగానే ఆమె హ్యాండ్ బ్యాగు కనిపించ లేదు. దానిలో తులం బంగారు, రెండు రింగులు, సెల్‌ఫో న్, రూ. 10 వేల నగదు ఉంది. అంబిక గురు వారం కాచిగూడ రైల్వే పీఎస్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకొని తదుపరి విచారణ నిమిత్తం నిజామాబాద్ రైల్వే పీఎస్‌కు బదిలీ చేసినట్లు సీఐ ఎల్లప్ప తెలిపారు.

మూసీ తీర ప్రాంత ప్రజలకు హాని కలిగించే చర్యలొద్దు

- ఆప్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్

కవాడిగూడ, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): మూసీ నది తీర ప్రాంతాల్లో నివసించే పేదలకు హానికలిగించే చర్యలను ప్రభుత్వం విడనాడాలని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాం డ్ చేశారు. మూసీ నది బాధితులకు మద్దతుగా ఆప్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం దోమలగూడలోని పార్టీ రాష్ట్ర కార్యాలయం వద్ద సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ సుధాకర్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. దశాబ్దాలుగా నివా సం ఉంటున్న పేదలను ఖాళీ చేయించడం తగదన్నారు. మూసీ నది ప్రక్షాళనకు సంబంధించిన డీపీఆర్‌పై ప్రభుత్వం పునరాలోచన చేయాలని ఆయ న సూచించారు. బాధితులకు ప్రత్యామ్నాయం, ఉపాధి చూపిన తర్వాతే వారిని ఇళ్ల నుంచి ఖాళీ చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్య క్రమానికి గౌరవ అతిథిగా హాజరైన సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి మాట్లాడుతూ, ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మొదటగా ఫార్మా వ్యర్థాలను యథేచ్ఛగా మూసీ నదిలోకి వదులుతున్న పరిశ్రమల ఆస్తులను కూల్చి, ఆ తర్వాత పేదల ఇళ్లను కూల్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆప్ కోర్ కమిటీ సభ్యులు బుర్రా రాముగౌడ్, మహిళా విభాగం అధ్యక్షురాలు హేమ జిల్లోజ, వికాలాంగుల కమిటీ చైర్మన్ డి. రమేష్, అధికార ప్రతినిధి జావిద్ షరీఫ్, సుధారాణి, సునీత తదితరులు పాల్గొన్నారు.



మూసీ బాధితులకు మద్దతుగా సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఆప్ రాష్ట్ర కన్వీనర్ దిడ్డి సుధాకర్ తదితరులు

పెండింగ్ నీటి బిల్లుల చెల్లింపు గడువు 30 వరకు పెంపు

- బోట్స్‌క్లబ్ సబ్ డివిజన్ వాటర్‌వర్క్స్ డీజీఎం కార్తీక రెడ్డి



కవాడిగూడ, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న నీటి బిల్లులను వన్ టైమ్ సెటిల్‌మెంట్ కింద ఆలస్య రుసుం, 50 శాతం వడ్డీ రద్దుతో చెల్లించేందుకు గడువును ప్రభుత్వం ఈనెల 30వ తేదీ వరకు పొడిగించిందని బోట్స్ క్లబ్ సబ్ డివిజన్ వాటర్‌వర్క్స్ డీజీఎం జి.కార్తీక రెడ్డి తెలిపారు. బోట్స్ క్లబ్ సబ్ డివిజన్ పరిధిలోకి వచ్చే వినియోగదారులు ఈ అవ కాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. బోట్స్‌క్లబ్ సబ్ డివిజన్ వాటర్‌వర్క్స్ పరిధిలో నీటి బిల్లుల పాత బకాయిలు, నూతన పైప్‌లైన్ల ప్రతిపాదనలు తదితర అంశాలపై గురువారం వాటర్‌వర్క్స్ డీజీఎం కార్తీక రెడ్డి ఇచ్చిన ఇంటర్వ్యూ వివరాలు ఇలా ఉన్నాయి.

బోట్స్‌క్లబ్ సబ్ డివిజన్ పరిధిలోకి ఏ ప్రాంతాలు వస్తాయి?

బోట్స్‌క్లబ్ పరిధిలోకి కవాడిగూడ, భోలక్‌పూర్, దోమలగూడ, గాంధీనగర్ సెక్షన్లు వస్తాయి.

సబ్ డివిజన్ పరిధిలో మొత్తం ఎన్ని వాటర్ కనెక్షన్లు ఉన్నాయి, వాటిలో కమర్షియల్ ఎన్ని?

మొత్తం 18వేల కనెక్షన్లు ఉన్నాయి, వీటిలో కమర్షియల్ కనెక్షన్లు 1516.

పాత బిల్లులు చెల్లించాల్సిన వినియోగదారులు ఎంత మంది ఉన్నారు.?

గత అనేక ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న నీటి బిల్లులను ఒకేసారి చెల్లిస్తే ఆలస్య రుసుం, వడ్డీ రద్దు అవుతుంది. సబ్ డివిజన్ పరిధిలో మొత్తం 7300 మంది పాత బిల్లులు చెల్లించాల్సి వారు ఉన్నారు. వీరిలో ఇప్పటివరకు కేవలం 500 మంది మాత్రమే బిల్లులు చెల్లించారు. పాత బకాయిల చెల్లింపునకు ఈనెల 30వ తేదీ వరకు గడువు పొడిగించారని, గడువులోపు చెల్లించని వారి కనెక్షన్ కట్ చేస్తాం.

సబ్ డివిజన్ పరిదిలో ఎంది మంది ఉచిత మంచినీటి సౌకర్య పతకాన్ని పొందుతున్నారు.?

సబ్ డివిజన్ పరిధిలో మొత్తం 10900 మంది ఉచిత నీటి సౌకర్యం పొందుతున్నారు. అంతకంటే ముందు ఉన్న పాత బకాయిలను నవంబర్ 30వ తేదీలోపు చెల్లించకుంటే వారి నీటి కనెక్షన్లు, డ్రైనేజీలు కట్ చేస్తాం.

సీవరేజ్ పైప్‌లైన్లలో వ్యర్థాల తొలగింపు కార్యక్రమం ఎలా సాగుతోంది ?

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 90 రోజుల పాటు సీవరేజ్ పైపలైన్లలో వ్యర్థాల తొలగింపు సజావుగా సాగుతోంది. ఇప్పటివరకు 11 కిలో మీటర్లు సీవరేజ్ పైప్‌లైన్‌లో వ్యర్థాల తొలగింపుతో పాటు 912 మ్యాన్‌హోళ్లను శుభ్రం చేశాం.

కవాడిగూడ కొత్త బజార్ నుంచి తాళ్లబస్తీ మధ్య డ్రైనేజీ, కలుషిత నీటి సమస్యల పరిష్కారానికి ఏ చర్యలు తీసుకుంటున్నారు.

పురాతన తాగునీటి, డ్రైనేజీ పైప్‌లైన్ల కారణంగా నిత్యం డ్రైనేజీ, కలుషిత తాగునీటి సమస్య ఏర్పడుతోంది. కొత్త పైప్‌లైన్లు వేసేందుకు రూ. కోటి 35 లక్షల అంచనా వ్యయంతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం.

గుర్తింపునకు నోచుకోని డాక్టర్ యల్లాప్రగడ



డా.యల్లాప్రగడకు నివాళులర్పిస్తున్న మధుసూదనాచారి, జనార్దనమూర్తి తదితరులు

చిక్కడపల్లి, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): భారత దేశంలో చరకుడితో పాటు పలువురు వైద్యులు వైద్య విద్యలో ఎన్నో పరిశోధనలు చేసినా వాటికి పేటెంట్ హక్కు లేనందున ప్రాచు ర్యంలోకి రాలేదని ఎమ్మెల్సీ ఎస్. మధుసూదనాచారి అన్నారు. అదే కోవలో యల్లాప్రగడ సుబ్బారావు వైద్యశాస్త్రంలో పలు రుగ్మతలపై పరిశోధనలు చేసినా ఆయనకు రావాల్సినంత గుర్తింపు రాలేదన్నారు. త్యాగరాయగాన సభ ఆధ్వర్యంలో గురువారం రాత్రి గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి అధ్యక్షతన ఎందరో మహానుభావులు శీర్షికన డా. యల్లాప్రగడ సుబ్బారావు యాదిలో సంస్మరణ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా మధుసూదనాచారి పాల్గొని మాట్లాడారు. సంపాదకుడు పొత్తూరి సుబ్బారావు మాట్లాడుతూ, యల్లాప్రగడ సుబ్బారావు తెలుగువారు కావడం వల్ల ఆయన తగిన గుర్తింపునకు ఆయన నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గరిమెళ్ల సీత తదితరులు పాల్గొన్నారు.